


# 'యాసిడ్ టెస్ట్'

రామకృష్ణ భరద్వాజ

కాళ్ళలో సత్తువ లేకపోతే నడవడం మానివెయ్యగలం

కళ్ళకి బలం తగ్గితే చూడడం వాటికవే మానుకుంటాయి

కాని, మనస్సుకి శ్రమ కల్గినా ఆలోచనల కాళ్ళు కట్టి నిలవదు మాటలు తడబడుతూన్నా నోటికి తాళాలు పడవు

ఇది ప్రకృతిచేసే గారడీల్లో ఒక వింత ప్రదర్శన

అలా అని తెలిసీ దాని కతీతులం కాలేకపోవడం మానవత్వంలో చిరంజీవమైన ఒక హీనత.

టైమైపోతోందని హడావుడిగా ఆఫీసుకి బయల్దేరాను

మామూలు వేగంతోనే సైకిలు నడుచుకుపోతోంది వెనకనుంచి తోసుకువచ్చే లారీల్ని కూడా ఆతంకంలేకుండా తప్పుకుంటూ

ఆఫీసులో అడుగుపెట్టాను అదృష్టం! ఆఫీసరింకా రాలేదు ఆయన వాచీ కంటె ముందు తిరిగిన నా వాచీ ఏరేంగితజ్ఞత నభినందించుకున్నాను సీట్లో చేర్లబడ్డాను జేబురుమాలు తీశాను ముఖం తుడుచుకుందుకు. పుష్పవృష్టిలా రూపాయి కాగితాలు నామీద రాలాయి తొందరపాటుకి నవ్వుకుంటూ పరమేశంకోసం చూశాను

అతని సీటు ఖాళీగా ఉంది తొమ్మిది కాకుండానే సీటు కంటుకుపోయే పరమేశమింకా ఈవేళెందుకు రాలేదా అన్పించింది అప్పలనరసయ్య ఫైళ్ళు తెచ్చి ఇడేశాడు

అతన్నడిగాను సమాధానం చెప్పి నవ్వుతూ వెళ్ళిపోయాడతను కాని నాకు నవ్వు రాలేదు

నిన్న సాయంత్రం అయిదు గంటలదాకా నాతో గడిపిన పరమేశం

నాకు పరిచయమైన రెండు మాసాల్నించీ ఒక్కసారి కూడా పరిహాసానికైనా అబద్ధమాడని పరమేశం

ఎందు కివ్వాళ హఠాత్తుగా చెప్పకుండా—సెలవు కూడా పెట్టకుండా ఎక్కడికో వెళ్ళిపోవాలి!!

చివరి కతనికోసం తెచ్చిన పది రూపాయలూ కూడా పుచ్చుకోకుండానే .. ఇంతమాత్రానికే వచ్చాడుగద ఎందుకు

రూంలో గంట మ్రోగింది.

అయ్యగారి పిలుపు నప్పల నరసయ్య తెచ్చాడు.

లోపలికి వెళ్ళాను

అయిదు నిమిషాల్లో తిరిగి వచ్చాను మరో ఐదు ఫైళ్ళవరకూ ఇంకో అయిదు కేజీల బరువు తలంపుల్ని నెత్తిని పెట్టుకుని

గొంగళీ పురుగులు పాకినవాడిలా ఆఫీసరు విలవిలలాడిపోతున్నాడు

పరమేశం పర్మిషనుపెట్టలేదు—సెలవు పంపలేదు సరికదా ప్యూన్ నింటికి పంపితే ఆ యింటి నతడు ఖాళీచేసి ఈ ఉదయమే వెళ్ళిపోయాడని తాజావార్త!

మొదట్నించీ అలాంటి వ్యక్తిని కనిపెట్టి ఉండాల్సిన బాధ్యత తోడి గుమాస్తాలమీద ఉంది—లేదా అని గర్జించా డాయన

తెలివి !!.. మా బాధ్యత అయిపోయింది వారి!!

అలా అని ప్రతి వ్యక్తినీ గమనించి వాళ్ళ మంచిచెడ్డలు ఆఫీసర్లకి చేరవేసే సహోద్యోగులున్నంతకాలం మిత్రులు !!!

అసలు ప్రమాద మేమిటంటే పరమేశం ఆఫీసరుగారి దగ్గరే యిరవై రూపాయి లప్పుగా తీసుకున్నాట్ట నిన్న రాత్రి యింటికి వెళ్ళి..

నే నిస్తానన్న పదీ చాలకనా—నిన్నా రువ్వాళ్టిలో అలస్యమౌతుందనా ఎందుకత నిలా చేసినట్టూ!

పరమేశంతో జోస్తీ చేసిన కారణంగా పైన బడ్డ అతని ఫైళ్ళని కూడా పరిష్కరించి బయటపడేసరికి అయిదున్నరా అయింది మళ్ళీ ఆఫీసరు పిలవలేదు నేను వెళ్ళలేదు

శూన్యంగా ప్రశ్నిస్తూన్న పరమేశం సీటు నోసారి చూసి యింటికి బయలుదేరాను జేబులో పది రూపాయల నోట్లని తడుముకుంటూ

క్యాలెండర్లో అయిదోతేదీ ఒంటరిగా విచారాన్ని ప్రకటించింది ఆ క్యాలెండరు పరమేశం సీటుకి తలమీదుంది

సరిగా అదే క్యాలండరు దగ్గిర నాకు పరమేశంతో ప్రథమ పరిచయమైంది

ఆవేళ మామూలు టైముకే ఆఫీసుకి వచ్చా

ప్రపంచం గడవే పట్టనట్టు గోడవేపు తిరిగి క్యాలెండర్లో అంకెలు లెక్కపెడుతూన్న మాతన వ్యక్తిని—'ఎవరు ?' అన్నాను. హడావుడి—బిడియమూ జట్టు వేసుకుని, నాలిక్కొరుక్కుని—'నమస్కారం !' అన్నాడు మెలికలు తిరిగిపోతూ అతను!

ప్రక్క గదిలో ఆఫీసరుంటే యిక్కడ నేనే ఆడవాళ్ళతోనో ముచ్చటిస్తూన్నట్టు భ్రమించి ఉండేవాడు

'నేను పరమేశాన్ని ! మీ రెవరూ !!'

అన్నాడు ఉడవేషాలు వేసేవాడిలా కులుకుతూ

నే నెవరో చెప్పాను అప్పలనరసయ్య వచ్చి అతనీ వేళే డ్యూటీలో చేరేడని చెప్పాడు

ఆవేళ మధ్యాహ్నం అతను తనతో కాఫీకి రమ్మన్నాడు నన్ను ఎంత వద్దంటున్నా తనే మాట దక్కించుకున్నాడు. ఆఫీసు కాగానే నాతో బయలుదేరాడు

'మీరు నన్ను మీతో మీయింటికి రమ్మనరేమిటి?'' అన్నా డేదో అధికారాన్ని చలాయిస్తూ నా కాశ్చర్యము వేసింది

అయినా అతను కలుపుకోలు మనిషి కాబోలని

'దానికేముంది—మీ అంతట మీరు వస్తానడం కంటె కావాల్సిందేముంది ? ' అన్నాను

ఆడపిల్లలా సిగ్గుపడ్డాడు

'శాంతిభవనం' దాకా వచ్చి—'నా లాడ్జి ఒకసారి చూసి వెడుదురుగాని రండి ' అన్నాడు మాట తీసెయ్యలేక వెళ్ళాను

ఈసారి కాఫీ కూడా తప్పించుకోపోయాను.

గదిలోకి వెళ్ళాము

ఆశ్చర్యపోయాను

టేబిలుమీద ఒక సుందరాంగి ఫోటో

'అలా ఆశ్చర్యపడకండి—ఆ ఫోటోలో నా హృదయేశ్వరి... ''సరోజ''. అలా చూడకండి... నా శ్రీమతి !... నమస్కారంటూ తెచ్చినా శ్రీమతి నా పెట్టెలో పెట్టింది నా ఫోటో ఒకటి మా పుట్టింట్లో టేబిలు మీదుందిలెండి' అన్నాడు పకపకా నవ్వుతూ

ఇంతకీ నన్ను రూముకి తీసుకువెళ్ళిన విషయమిది తనకి మంచి హాటా ఒకటి చూసిపెట్టాలి!

ఈమాత్రానికి నన్ను తన రూముదాకా తీసుకువెళ్ళి—రెండుసార్లు కాఫీ త్రాగించనక్కర్లేదు....

. అతని ధోరణే అంత కాబోలనుకున్నాను.

మా పేటలోనే ఒక యిల్లు చూశాను

మరో పది రోజుల్లో అతను భార్యతో వచ్చి దిగాడాయింట్లో

'ఏమిటింకా యిల్లు కన్పించలేదేమిటి. అలా వెళ్ళిపోతున్నారు పోల్టు స్టేషన్లో ఎక్స్ప్రెస్‌లా !' అంది మా ఆవిడ !! పరమేశాన్ని గుర్తు చేసుకుంటూ ఎంత యాంత్రికంగా యింటికి వచ్చానో అప్పు డర్థమైంది ఇంకా నయం ఏ ప్రమాదమూ జరిగిపోలేదు రోడ్డుమీద

నా మూడ్ చూసి అడిగింది మా ఆవిడ

'ఏదేమిటండీ పెడ్తైపోయింది రికార్డులా అస్తమానికీ ''అలాగే'' ''అలాగే'' అంటారు ఈవేళ మీ ఆఫీసరేమన్నా టిఫిన్ పెట్టాడేమిటి' అంది పరిహాసానిక్కాబోలు !

పరమేశం సంగతి చెప్పాను

ఆవిడ కేమీ ఆశ్చర్యం కల్గినట్టు లేదు పైగా 'వాణ్ణి చూడగానే అనుకున్నాను ...' అంటూ లోపలికి వెళ్ళిపోయింది

పేపరు ముందు వేసుకుకూర్చున్నాను ఈజీ చైర్లో

కాని, అందులో వార్తల్ని బుర్ర గ్రహించటం తిప్పలు పెడుతోంది ఎంత వద్దనుకున్నా పరమేశాన్ని గురించి ఆలోచించకుండా ఉండలేకపోతున్నాను

ఈవిడ ఒక్కొంత తేలిగ్గా అంటనా వేసింది.. అది ఆమెలో ఒక హీనతో—సుగుణమో అర్థం కాలేదు నాకు

పరమేశం నాల్గయిదుసార్లు మా యింటికి వచ్చాడు అతిథి మర్యాదలో నేనేమీ లోటు చెయ్యలేదు

మమ్మల్నిద్దర్నీ వాళ్ళింటికి రమ్మన్నాడు ...

ఒక ఆదివారం వెళ్ళాము.

మేం వెళ్ళేటప్పటి కా యింట్లో వాతావరణం చాలా ప్రశాంతంగా ఉంది తలుపులు బారుగా తీసి ఉన్నాయి

ఇంట్లో ఎవరూ లేరా ! అనుకున్నాము.

'పరమేశంగారూ ! ' అని పిలిచాను

'రండి లోపలికి' అన్నా డతను లోపల్నించి.

నేను లోపలి కడుగుపెట్టాను

రెండో గదిలో బోర్లా పడుకుని ఉన్నాడు నేలమీద—బనీను కూడా లేకుండా

'మే మిద్దరం వచ్చాం!'—అన్నాను. పెళ్ళిలో ఎప్పుడన్నానో మళ్ళీ యిన్నాళ్ళకి

'ఓహో రండి ' అన్నాడు ఒక్కసారి కంగారుగా లేచి చొక్కా తొడుక్కుని యివతలికి వచ్చాడు

అతని భార్య వచ్చి యీవిణ్ణి లోపలికి తీసుకొని వెళ్ళింది.... అదే నే నావిణ్ణి చూడ్డం మొదటి

పిరికి— చివరిసారి కోసారి !!

ఆమె ముఖంలో తెచ్చిపెట్టుకున్న నవ్వు కన్పించింది

ఆఫీసు విషయాలన్నీ కాస్సేపు సింహావలోకనం చేశాము గుమ్మంలో గాజుల గలగల విని పరమేశం వెళ్లి కాఫీ తీసుకొచ్చాడు

మరో అరగంటసేపు — ఈ వూరూ — ఆ వూళ్లకూ తారతమ్య పరిశీలనం జరిగింది

మరో సంగతి

తన టేబిలు మీద ఆవేళ హోటలు లాడ్జిలో నేను చూసిన ఫోటో ఉంది బహుశా తన బొమ్మ ఆమె పూజా మందిరంలో ఉండి ఉంటుంది

రెండు గంటల కాలమూ ఇలాంటి పొడి మాటల తోనే గడిచిపోయింది

ఇంటికి వెడదామని లేచాను

విషయం తెల్సుకుని మా ఆవిడ యువతలికి వచ్చింది పరమేశం భార్య కలుపుగోలుతనాన్నీ —చమత్కార సంభాషణనీ సుగుణ సంపత్తినీ మా ఆవిడ మహా మెచ్చుకుంది

ఓ పట్టాన మా ఆవిడ కెవరూ నచ్చరు

ఆడవాళ్ల విషయంలో పాపం మా ఆవిడ అప వాద మేమీ కాదు ఆవిడకే నచ్చిందంటే పరమేశం నిజంగా అదృష్టవంతుడే అనాలి !!! ఆ ఫోటోలో అంతర్యం యిదన్నమాట !! పరమేశం ధన్యుడు

ఆ తర్వాత రెండు మూడుసార్లు పరమేశం మా యింటికి వచ్చాడు సరోజ గార్ని తీసుకురమ్మన్న మా ఆవిడ కోరిక నతని కందించాను కృతజ్ఞతా సూచకంగా ఓ చిరునవ్వు ప్రదర్శించాడు

'ఓ ఆదివారం సరోజతో వస్తానని' అన్నాడు

కాని ఆవేళ అత నొక్కడే వచ్చాడు తమింటికి ఎవరో చుట్టం వచ్చాడంటూ మా ఆవిడ నిరుత్సాహపడింది

మరో ఆదివారం మళ్లీ అలాగే అన్నాడు

ఆవేళా అత నొక్కడే వచ్చాడు ఆవేళ ఆవిడకి శరీరంలో బాగాలేదన్నాడు

నాల్గురోజులు పోయాక

'ఒకసారి మీ రిద్దరూ మా యింటికి రాకూడదూ మళ్లీ ! ' అన్నాడు

'వీలు చూసుకుని వస్తా' మన్నా ! నాకు తెలుసు మా ఆవిడ నాకు ఓటు వెయ్యదని

ఒకనాడు రాత్రి భోజనా లయ్యాక అతను వచ్చాడు

'మనం బయటికి వెడదాం రండి'— అన్నాడు

అలా స్టేషనువైపు బయల్దేరాం తన భార్య వంట్లో బాగాలేదన్నాడు ఆస లాదివారం నుంచే ఆమె మళ్లీ సరిగ్గా తిరగడంలే దన్నాడు ఎవర్నయినా డాక్టర్ని కల్సుకోవా లన్నాడు నే నెరిగిన విశ్వనాథాన్ని సూచించాను

ఇద్దరం తిరిగి వచ్చాం స్టేషనుదాకా వెళ్ల కుండానే !

మర్నా డాఫీసులో చెప్పాడు తన భార్యని విశ్వనాథానికి చూపించినట్టు అది ఏదో సి. దౌర్బల్య మన్నాట్ట ! .. మందు లేవో రాసిచ్చాట్ట !! అందుకని ప్రస్తుతమో యిరవై రూపాయలు కావాలిట !!

సాయంత్రం యిరవై రూపాయిలూ యిచ్చాను

# యాసిడ్ టెస్ట్

ఈ విషయం మా ఆవిడకి చెప్పాను

పరమేశంమీద చాలా సానుభూతి వెలిబుచ్చాను

మా ఆవిడ అదోమాదిరిగా ముఖంపెట్టి 'పాపం !' అంది ఎవర్ని ఉద్దేశించావిడా మాటందో అప్పుడు నా కర్థంకాలేదు

ఇలా వారం రోజులు గడిచాయి

ఈలోగా ఆవిడ సంగతి అతను కదపలేదు నేనూ వూరుకున్నాను

ఒకటోతేదీని అందరం జీతాలు తీసుకున్నాము అతనిరవై యిచ్చేశాడు

ఆ రాత్రి పది కాకుండా పరుగెత్తుకొచ్చాడు పరమేశం మా యింటికి ఏదో వీక్లీ చూస్తూ కూర్చున్నా నింకా నేను

'మీరోసారి బయటికి రావాలి ' అన్నాడు దీనంగా !

హడావుడిగా బయలుదేరాను

'మీ ఆవిడ కులాసాయేనా' అన్నా నాత్రంగా

'ఆ ! రాయిలా ఉంది ' అన్నాడు

మరిప్పటి ప్రమాద మేమిటో అర్థంకాలేదు నాకు

పురోహితుడు : అరుంధతీ నక్షత్రం కనబడుతుందా అబ్బాయి !

పెండ్లికొడుకు: లేదుస్వామి, ఆరువేలు అప్పులు మాత్రం కనబడుతూంది.

వెంకటేశ్వరన్ (అనంతపురం)

నడుస్తున్నాం అతనే మొదలుపెట్టాడు

'ఎంతో అప్తులు కనక మీతో చెప్తున్నా ఈ వూళ్లో యిలాంటి విషయాలు మాట్లాడ్డానికి నాకు మరెవరూ లేరు ఒక్క సంగతి నిర్మొహమాటంగా చెప్పండి డక్టర్ విశ్వనాథం మీ కెప్పట్నించి తెలుసు ?'

'నేసి వూరొచ్చిన రెండేళ్లనించి '

'అతని స్వభావం ఎరుగుదురా ? '

'మంచివాడు దయాశీలి స్నేహపాత్రుడు'

'తెలివైనవాడు హస్తవాసి గలవాడు ఇవి కాదు నే నడిగేది అతని ప్రవర్తనెలాంటిదని '

'నాకు తెలిసినంతవరకు బుద్ధిమంతుడే '

'స్త్రీ లెడ్డైనా ? '

'అంటే మీ ఉద్దేశం '

'అవును అతను విషయలోలుడు స్త్రీ లంతా అతనికి భార్యాసమానులు అంతకంటే మరో దృష్టితో అతను చూడలేడు '

'పరమేశంగారూ ! విశ్వనాథం వూళ్లో పేరు గల పెద్దమనిషి అతని గురించి యిలాంటి మాటలు నే నెన్నడూ వినలేదు ఏ ఉద్దేశంతో మీరిలా మాట్లాడుతున్నారో కాని మీది కేవలం వూహ అని మాత్రం నిర్ధారణగా చెప్పగలను .'

'ఎంత అమాయకులండి మీరు ! ప్రత్యక్ష ప్రమాణంతో మాట్లాడుతున్నాను చెవులారా విన్నదీ— కళ్లారా కన్నదీ విన్నవించుకుంటున్నాను . ఈసారి జాగ్రత్తగా వినండి ! ఇప్పటికో గంట క్రితం మీ డాక్టరు విశ్వనాథం పరిష్వంగంలో పరవశమైన వ్యక్తి ఎవరోకాదు "సరోజ " అంటే—అగ్నిసాక్షిగా నేను వివాహమాడిన వ్యక్తి . అర్థమైందా !!! '

'పర మేశం గారూ !! ఎలాంటి మాటలు వింటున్నాను '

'ఇంకా వింటారు ఆ విశ్వనాథానికి సాయంత్రము ఖాళీగా ఉంటుందనీ—అప్పడైతే రోగుల్ని శ్రద్ధగా పరిశీలించడానికి నవకాశ ముంటుందనీ చెప్పాడు కంపౌండరు సరే—అని రెండ్రోజులు నేను తీసికెళ్లా నామెని కాని ఆఫీసులో పత్తిడివల్ల తీరక—ఆ ణ్ణే వెళ్లమన్నా నాతర్వాత . దాని పర్యవసానంగా ఒక వారం రోజుల్లో కథ యింతదాకా నడిచింది ఈవేళ సాయంత్రం ఎనిమిదిన్నరైనా ఆవిడ రాపోయేసరికి కంగారుపడి నేనే హాస్పిటలుకి వెళ్లాను అంతా నిర్మానుష్యంగా ఉంది హాలు తలుపు తెరిచి ఉంది . నేరుగా లోపలి కెళ్లాను నా చెవులు నన్ను మోసగించలేదు సరోజ నవ్వు విశ్వనాథం నవ్వుతో శ్రుతి కలుపుతూంది వాళ్ల చూపులు—మనస్సులు— పారవశ్యంలో సమాధైపోయింటాయి . బహుశా నే నాలస్యంగా అక్కడికి చేరుకుని ఉంటాను

"రేపు మళ్లీ తప్పకుండా రావాలి సుమా !" ఇది మగ గొంతుక

"అయ్యో ! ఎవరికోసం మరి !! ." ఇది సమాధానం

తలుపులు తెరుచుకున్నాయి

సరోజ నవ్వుతూ వచ్చిం దివతలికి

వెనకాలే అతనూ వచ్చాడు

నన్ను చూసి యిద్దరూ తెల్లబోయినారు .

సరోజ ముఖం రేగుంది కళ్లు అలసి ఉన్నాయి

ఆ విషయం చెప్పలేను

రెండోదారి వైపు నుంచి కంపౌండరు వచ్చాడు

విశ్వనాథం తేరుకుని నన్ను పలకరించాడు

కంపౌండరు నమస్కరించాడు

విషయం నా కర్థమైంది వాళ్లకే సమాధానమివ్వడానికీ ప్రయత్నించలేదు గబగబా యివతలికి వచ్చాను సరోజ అనుసరించింది హాస్పిటలు కామెకి తోడువచ్చి యింటికి తెచ్చానని జాలిగా చూశాను

నే నప్పుడొక్క మాటైనా మాట్లాడలేదు

ఈ కాలకూటానికి మాత్రం నేను పరమేశాన్ని కాలేను

ఎన్నివిధాల అడగాలో అన్ని విధాలా ప్రయత్నించాను

కాని, సరోజలాంటి మనిషిని నే నెక్కడా చూడలేదు .

చివరికి నా వూహ నిజమని తేలింది .

ఆమె ఒప్పుకుంది

తనదేమి తప్పు లేదంది అతనే బలవంతపెట్టాడంది ఏం చెయ్యమంటా రిప్పుడు ? ఇప్పుడు నాకు మీరేం సలహా యిస్తారు .. ??'

అతని కళ్లల్లో నీళ్లు తిరిగాయి .... కంఠం గద్గదమైంది చాలా జాలివేసింది నాకు విశ్వనాథం అలాంటి వ్యక్తి కాడని నాకు దృఢమైన నమ్మకం అటువంటి అతన్ని చూసిన నా అంచనానిబట్టి—మా ఆవిడ యిచ్చిన అభిప్రాయాన్నిబట్టి— సరోజదీ తప్పనడానికి మనస్కరించడంలేదు

కాని ఇందులో ఎక్కడో పొరబాటుందని మాత్రం అనిపిస్తోంది నాకు

'పరమేశంగారూ ! ఇప్పుడు నేనేమీ మీకు సలహా యిచ్చే స్థితిలో లేను ఏమైనా ఇలాంటి విషయాల్లో తొందరపడడం మాత్రం మంచిదికాదు అందులోనూ మీ ఆవిడ ఆరోగ్యం కూడా ఎర్రైంది కాదు తీరికగా ఆలోచిద్దాం ఆవేశపడకండి ఇంటికి వెళ్లిరండి ఎక్కడ ప్రమాదం జరిగిందో తెలిస్తేనే కాని ఒక నిర్ణయానికి రాలేం ' అన్నాను సముదాయిస్తూ !

'అంతే మహాశయా! అంతే!! నా బాధ మీ కర్థంకాదు నా మనసులో ఎన్ని అగ్నిపర్వతాలు పగులుతున్నాయో మీరు చూడలేరు మరో మాట కూడా అనగలను ఇలాంటివి ముఖ్యంగా తమదాకా వస్తేనే కాని తెలీదు అంతే !! నా నిర్ణయం నేను తీసుకోగలను వస్తాను ! ' అంటూ దూకుడుగా వెళ్లిపోయాడు

ఏ ఆలోచనా తెగకుండానే యింటికి చేరుకున్నాను.

మా ఆవిడకీ విషయం చెప్పాను ఆవిడ ముఖములో చాలా బాధ కన్పించింది.

మర్నా డాఫీసుకి వెళ్లాను

పరమేశం ముఖంలో ఏదో గంభీరత తిష్ఠం వేసుకుంది . అతన్ని నేనే పలకరించాను

'మీ యింట్లో వాతావరణం కొంచెం నయమేనా?'

'దయచేసి ఆ ప్రశ్నలేమీ వెయ్యకండి ఒక్క కోరిక ! తమరేమి అనుకోపోతే ఒక్క పది రూపాయ లప్పుగా యిప్పించండి '

'సరే ! సాయంత్రం యివ్వవచ్చునా ? '

'రేపివ్వండి . తొందర్లేదు ' అన్నాడు ముక్తసరిగా సాయంత్రందాకా నాతో అతను మళ్లీ ఏం మాట్లాడలేదు

ఆఫీసునుంచి యిద్దరం కలిసి బయల్దేరాం .

'మనసు పదిలపరచుకోడానికి ప్రయత్నించండి పరమేశంగారూ ! ఇలాంటి విషయాల్లో హృదయ వైశాల్యం ముఖ్యం అమాయకుల్ని శంకిస్తే ఎలాంటి ప్రమాదాలేనా జరిగిపోవచ్చు ' నన్నాను

'నా అంతరాత్మని నేను నమ్మకుండా ఉండలేను ప్రమాదా లంటారా యింతకంటె ఏ ప్రమాదమూ నన్ను భయపెట్టలేదు .'

ఇద్దరం విడిపోయాం

* * *

'ఎనిమిదైందింక భోజనానికి లేవండి ' అన్న పిలుపు నా సమాధిని భగ్నం చేసింది

'ఇంకా వాడి గురించే ఆలోచిస్తున్నా రన్నమాట!' ... అంది మా ఆవిడ

'అదంత తేలిక విషయమని నే ననుకోవడంలేదు ' భోజనం కాకుండానే ఆఫీసరు దగ్గరనుంచి పిలుపు తెచ్చాడప్పలనరసయ్య— ఇలాంటివేళ నా కాయన కబురంపడం చాలా అసాధారణం

నేను వెళ్లేసరి కక్కడ ఆఫీసరుగారితో విశ్వనాథం కూడా ఉన్నాడు .... వారేదో తీవ్రమైన ఆలోచనలో ఉన్నారు

బహుశా ఆఫీసరుగా రింట్లో ఎవరికైనా సుస్తీగా ఉందేమో అనుకున్నాను ఇద్దరికీ నమస్కరించి కూర్చున్నాను ఏం మాట్లాడాలో తోచలేదు

'ఇహ చెప్పండి' అన్నా రఫీసరుగారు అతన్ని

విశ్వనాథం అన్నాడు నన్ను .. 'పరమేశంగారిని మీరేనా నా దగ్గిరికి పంపేరట ! '

'అవును అతని విషయం చాలా బాధ కల్గించింది '

'నే చెప్పే విషయం వింటే యింకా బాధ కల్గవచ్చు పరమేశం కేవలం తోడి గుమాస్తాగా మీకూ—తమ క్రింది ఉద్యోగిగా మీ ఆఫీసరుగారికీ తెలిసుండవచ్చు కాని అంతకంటె ఎక్కువెరెట్లు బాగా తెలుసుకున్నాను నిన్న రాత్రి నేను అతని భార్యని నా దగ్గిరికి ట్రీట్మెంటుకి తీసుకొచ్చిన మాట మీ ఆఫీసరుగారికి తెలీకపోవచ్చు

రోజూ సాయంత్రం వచ్చి ఆవిడ ఇంజక్షను తీసుకుని వెడుతోంది ఏరోజు కారోజు మార్పు గమనించి మందు మార్చి యిస్తున్నాను నిన్న రాత్రి హఠాత్తుగా ఆమె వచ్చింది నే నెవర్నో పరీక్షిస్తూంటే నన్నోసారి లోపలికి రమ్మంది అర్జంటుగా ఏదో మాట్లాడాలంటూ పని త్వరగా ముగించుకుని ప్రైవేటు రూంలోకి వెళ్లాను. ఆవిడ గబగబా నా దగ్గిర కొచ్చింది నా పాదాలు రెండూ పట్టుకుని "అన్నయ్యా— దేవుడైనా మీరే!" అంటూ ఆవిడ చెప్పిన కథ నన్ను చిత్రహింస చేసింది

పరమేశాని కిష్టంలేకుండా సరోజతో పెళ్లయింది ఆమెకి బాగా అందమూ— చదువూ ఉండడమే దానిక్కారణం అతని ప్రమేయం లేకుండానే యీ పెళ్లి జరిగింది ఆమె అందమూ— ఆమె చదువూ అవన్నీ అతని కెందుకో కిట్టవు అందుకని ఆమె కాపురానికి వచ్చినప్పట్నించీ అతనామెని సాధిస్తూనే ఉన్నాడు ఎప్పుడూ ఆమెని అతను గుమ్మం దాటించి ఎరగడు ఎవరి తోటీ మాట్లాడనివ్వడు ఒక మంచి చీర కడ్తే చూడలేక— "భోగందానిలా ఉన్నా" వంటాడు . ఆమె చదువు వేడ్డానితన మంటాడు గుమాస్తా భార్యలా ఆమె లేదంటాడు అందుకే ఆమె ఎక్కడికీ ఒంటరిగా వెళ్లదు .. అందుకే హాస్పిటలుకి కూడా వెళ్లనంది — "నాకంటె అందమైనవాళ్లంటే సంతోషించక ఏడుస్తావేం" అన్నాడు "నా కీ వైద్యం వద్దం" ది ఆమె "వైద్యం లేకుండా చంపేసంటారు నన్నంతా—" అన్నాడు . "అంతే మరో డాక్టర్ని చూడండి" అందామె ప్రాధేయపడూ— "నా కన్ను గప్పటానికిదో నాటక మన్నమాట !!" అని ఆమె కిష్టంలేకపోయినా పంపాడు .

రోజూ తిరిగి రాగానే "డాక్టరేమన్నాడ"ని గుచ్చి గుచ్చి అడిగేవాడు అతను వేసే ప్రతి ప్రశ్న ఆమె హృదయానికి గుచ్చుకున్న గుండుసూదిలా అయింది

"ఇంక ఒంటరిగా హాస్పిటలుకి వెళ్ల" నంది.

"నీవెంట వచ్చేందుకు నేనేం పాలేరువాణ్ణి కాను " అది సమాధానం

కాని మొన్న సాయంత్రం అంతా భయపడ్డట్టే జరిగింది

కన్సల్టేషన్ రూములోంచి బయటికి రాగానే అతన్ని చూశాను పరమేశం ముఖంలోని మార్పు నేను గుర్తించలేదు కాని దాని వెనుక యిలాంటి కాలసర్ప ముందని నే నూహించలేకపోయాను


ఆవేళ సాయంత్రం యింటికి వెళ్లేదాకా ఎవరూ మాట్లాడుకోలేదు

ఇంటికి వెళ్లగానే సూటిగా అడిగాడు.

"అయితే యింక నేను నీతో ఉండాల్సిన అవసరం లేదన్నమాట !! సరే !!! ఈ కాగితంమీద సంతకము పెట్టు " అని ఒక తెల్ల కాగితం యిచ్చాడు.

"నన్ను నమ్మినా నమ్మకపోయినా— నేనేపాపమూ ఎరుగనని త్రికరణశుద్ధిగా చెప్పగలను .. " అందావిడ ఆందోళనతో

"ఈ ఇంట్లో యింక నీకు స్థానంలేదు



అంటూ కొలడు చేతితో గట్టిగా ఆమె గొంతుక పట్టుకున్నాడు. ఆమె ఊపిరి సలుపలేదు.

"చెప్పు—నిజం చెప్పు. డాక్టరు నాకంటె అందగాడని చెప్పు. డాక్టర్ని మర్చిపోలేనని చెప్పు. శాశ్వతంగా అతని దగ్గరే ఉండిపోతానని చెప్పు. ఒప్పుకో! నాదే తప్పని ఒప్పుకో!! "

అంటూ గొంతుక మరీ గట్టిగా నులిమేస్తున్నాడు. ఆమెకేం జరుగుతూందో తెలీదు.

# యాసిడ్ టెస్ట్

ఆమె ఊపిరి సలపలేదు. ఉక్కిరిబిక్కిరై పోతూ వీరసంగా "అ—వు—ను—" అంది వగరుస్తూ.

అతను పట్టు సడలించాడు.

"ఇప్పుడు చెప్పు. డాక్టరు నన్ను బలవంతం చేశాడని చెప్పు. నాక్కూడా అతనిమీద మోజుం


కాల్గేట్‌తో చెడ్డ శ్వాసను నిరోధించండి రోజంతా దంతక్షయం జరుగకుండా కాపాడుకొనండి!





ఎందుచేతనంటే ఒక్కసారి తోముకుంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసనను మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మక్రిములను 85% వరకు తొలగించును.

కాల్గేట్ 10 మందిలో 7 గురికి చెడ్డ శ్వాసను వెంటనే నిరోధించిందని మరియు భోజనం అయిన వెంటనే కాల్గేట్ పద్ధతిలో పళ్ళు తోముకొనుట వల్ల ఎక్కువ మందికి దంతక్షయమును బాగా అరికట్టిందని పూర్వము దంతశాస్త్ర చరిత్రలో ఎన్నడూ తెలియ జేయనంతగా శాస్త్ర పరిశోధనల వల్ల నిరూపించబడినది. ఒక్క కాల్గేట్ మాత్రమే దీనికి రుజువును కలిగివున్నది

పిల్లలు కాల్గేట్‌తో సక్రమంగా పళ్ళు తోముకునే అలవాటును తేలికగా అవలంబిస్తారు. ఎందు చేతనంటే ఎక్కువ పేపు నింటే లావి పిప్పరమెంట్ లాటి సువాసనంటే వారికి చాలా ఇష్టం

మీకు పౌడర్ కావాలంటే, ఈ లాభములన్నింటినీ కాల్గేట్ టూత్ పౌడర్ ద్వారా పొందగలరు. ఒక డబ్బా వెలం తరబడి వస్తుంది...




పరిశుభ్రతకొరకు, తాజా శ్వాసకొరకు మరియు పండ్లు తెల్లగా వుండుటకొరకు కాల్గేట్‌తో పండ్లను సక్రమంగా తోముకొనండి.

ప్రపంచములోని ఏ ఒక్క ఇతర డెంటల్ క్రీమ్‌లకన్నా కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు.


"అని చెప్పు—. " ఆమె అవాటలంది.

కోపంతో ఆమెని వెనక్కి తోసేశాడు.

ఆమె నేలమీద పడిపోయింది. అంతే!!!

తెల్లవారి ఆమెకి మెలకువ వచ్చి కళ్ళు తెరిచేసరికి అతను ఇంట్లో లేడు. టేబుల్‌మీద కాయితం పడి ఉంది. సాయంత్రమైనా యింటికి తిరిగి రాలేదతను. ఆమెకేమీ తోచలేదు. మనసంతా భయంతో నిండిఉంది. ఆ కాగితం తీసుకుని గబగబా నా దగ్గరికొచ్చింది.

ఆవిడ చెప్పిన యీ కథంతా విన్నాను.

వైద్యవృత్తిలో యంత్రంగా మారిన నాకూ హృదయమున్నదని తెలుసుకున్నాను. "సరోజగారూ! ఈ సమయంలో మీరిలా రావడం మీకూ—నాకూ కూడా మంచిదికాదు. అతని మనస్సేమిటో అర్థంచేసుకున్నాను. మిమ్మల్ని చంపడం అతని అభిప్రాయం కాదు. అతనిదో వింత తత్వం. మిమ్మల్ని హింసించడంవల్ల తన అజ్ఞతా—అసమర్థతా కప్పబడతాయని అతని భ్రమ! ధైర్యంగా ఉండండి!! కాని లేని తప్పు నొప్పుకుని చాలా పొరపాటు చేశారు. ఆ సమయంలో కేవలం ఏమీ ఎరగనట్టు ఉండిపోయుంటే బాగుండేది. ఎప్పటికైనా సహనం వహించడమే కర్తవ్యం." అని ఆమెని పంపేను.

అతని కేమైనా సహాయపడదామని ఇవ్వాళ ఉదయము మీ ఆఫీసుకి ఫోను చేశాను. అతను రావటంలేదని మీ ప్యూన్ చెప్పాడు. అతని ఎడ్రసడిగి యింటికి వెళ్లాను. ఆ యింటిని వదిలి వాళ్ళు వెళ్లారని తెల్సింది.

తిరిగి హాస్పిటలుకి వచ్చేటప్పటికి కంపౌండరు నాచేతికి కవరిస్తూ "సరోజగారితో తోడువచ్చే అబ్బాయి దీన్ని మీ కిమ్మన్నా" డని చెప్పాడు. అని విశ్వనాథమూ కవరిచ్చాడు నాకు.

అందులో అతనికో ఉత్తరం—మరో చిన్న కాగితం ఉన్నాయి.

ఆ చిన్న కాగితం విప్పాను. పైన అతని వ్రాత—క్రింద ఆమె సంతకం ఉన్నాయి. "నేను మీకు తగినదాన్ని కాను. డాక్టరు విశ్వనాథంతో నాకు సంబంధం ఉంది. మీరు అసహ్యంగా ఉన్నారు. నీగ్రోలా ఉంటారు. మీతో కాపురం నా కిష్టం లేదు. మీకు చదువులేదు. సంస్కారం లేదు. డబ్బు లేదు. మీతో నాకు సుఖంలేదు. మీరు వేరేపెళ్లి చేసుకోండి.

సరోజ "

విశ్వనాథాని కామె వ్రాసిన ఉత్తరం విప్పాను.

"దేవుడులాంటి డాక్టరుగారికి—

చివరిమాటగా మొదటి ఉత్తరం——

మీ సలహాతో నే నింటికి వచ్చేసరికి కాయన ఇంటి దగ్గరున్నారు. చూస్తూనే నామీద విరుచుకు పడ్డారు. స్పృహ తప్పేవరకూ బాదారు. సొమ్మసిల్లిపోయాను. కళ్ళు తెరిచేసరికి సామానంతా సర్ది ఉంది. ఆయన బండికోసం యిప్పుడే అలా వెళ్లారు. మీ వైద్యం—సలహా కూడా నా కక్కరకుండా పోతున్నాయనే నా బాధ. లోకమంతా తెలుపుచేసే ఈ తూర్పురేఖలకి నా బతుకులోకి తొంగిచూసే ధైర్యం లేదు. సాహసానికి క్షమించండి.

ఎంతకాలమో బతకని— "సరోజ"'

నిట్టూర్పులో నా వూహలు రూపుమాశాయి!!! ★